# జీవజలము (4:1-42)

ఆమె జీవితంలోని అనేక విషయాలు నాకు ఆశ్చర్యాన్ని కలిగిస్తాయి! ఆమెను తన సొంత ఊరివారు యిష్టపడతారా, లేక మంచివారు ఆమెనుండి దూరంగా తొలిగిపోతారా? చిన్న బిడ్డగా తన జీవితం ఎలా ఉండేది? తన యౌవన కాలంలో ఆమె తల్లిదండ్రులు ఆమెపట్ల దయగా ఉండేవారా? ఆమె తొలి భర్త ఏలాటివాడై ఉంటాడు? సుకారులో ఆమె చేసికొన్న వివాహాలతో (అయిదు!) రికార్డును సృష్టించిందా? యేసును బావి వద్ద కలిసికొన్నప్పుడు, ఆమె స్వభావం ఎలా ఉండింది? అహంకార హృదయంతోను, అహంకారపు కండ్లతోను వచ్చిందా లేక ఆ దినం తగ్గించుకున్నదై విరిగిన హృదయంతో వచ్చిందా?

సమరయ స్త్రీని గూర్చి అనేక వివరాలను మనం ఎన్నడూ తెలిసికోలేం. ఆమె జీవితంలో ఏమి జరిగియుండవచ్చో నేను త్రవ్వ ప్రయత్నించడం లేదు. అయితే, సువార్త రచనలన్నిటిలోను, తప్పిపోయి దొరికిన ఆత్మకు యేసుకు మధ్య జరిగిన సంధింపులలో ఆమె కథ బహు చమత్కారంతో కూడినదై ఉంది. ఒక రోజు ఆమె నీళ్లు చేదుకొనడానికి బావి వద్దకు వెళ్లింది. తమను ముంచివేసేలా కిందకు ఈడ్చుకునిపోయే శక్తిలా కనిపించే వాటినుంచి ఉద్ధరించబడాలని కోరుకున్న ప్రజలకు ఆమె మాదిరిగా నిలిచింది. ఆమె కథ "సమరయ స్త్రీ" అని "తప్పిపోయిన కుమారుడు" అనే దానిని పోలినదై మానవ శీలము అనే సూత్రమునుండి తన పేరును పొందింది. వాస్తవానికి, ప్రాథమికంగా ఈ రెండు కథలు కూడా దేవుని గూర్చినవి – తన వద్దకు తిరిగి వచ్చు తన పిల్లలను ఆహ్వానించి, ఎంతో కొరగాని వారికిని తన ప్రేమను కురిపించే దేవునిగా అవి చిత్రిస్తాయి. "సమరయ స్త్రీ" కథ కూడా విశ్వాసపు పరిశీలనయై ఉంటుంది. ప్రభువైన యేసుకును సమరయ స్త్రీకిని జరిగిన సంధింపులో యోహాను మూడు ముఖ్యమైన సత్యాలు అందిస్తున్నాడు – అవి యోహాను సువార్తలో అతడు జనులను పిలుస్తూ వారు కలిసియుండవలసిన విశ్వాసానికి సంబంధించినవిగా తెలిపాడు.

## విశ్వాసము పరిస్థితులను అధిగమించి ఉంటుంది

యూదయనుండి గలిలయకు వెళ్లేవారి ప్రయాణంలో యేసు, ఆయన శిష్యులు యాకోబు బావి వద్దకు చేరేసరికి మధ్యాహ్నపు వేళ అయినట్టుంది. ఈ ప్రాచీన స్థలము సుకారు అను సమరయుల పట్టణానికి సమీపంగా ఉంటుంది. అక్కడ ఆహారం కొనుక్కునే అవకాశమున్నందున వారు విశ్రాంతి కొరకు ఆగారు. ప్రభువైన యేసు ప్రయాణమువలన అలసినవాడై, తన శిష్యులు ఆహారమునకై ఏదో కొనివచ్చునంతలో ఆయన ఆ బావి వద్ద కూర్చుండియున్నాడు. యేసు అక్కడ ఒంటరిగా కూర్చుండియుండగా, ఒక సమరయ

స్త్రీ నీళ్లు చేదుకొనడానికి అక్కడికి వచ్చింది. సాధారణంగా, అలాటి సంభవం ఏ విధమైన గుర్తింపు లేకుండగనే జరిగిపోతుంది. ఆ స్త్రీ నీళ్లు చేదుకొని, అలసి అక్కడ కూర్చుండియున్న యూదుని కన్నెత్తి చూడకుండగనే తన ఊరికి తిరిగి వెళ్లియుండేది. అయినా, ఈ సందర్భంలో ఆ స్త్రీకి బహు వింతైనది సంభవించింది; ఆ యూదుడు ఆమెతో మాట్లాడాడు! తాను అడిగిందంతా "త్రాగుటకు" నీళ్లిమ్మని మాత్రమే. అయితే ఆ చిన్న విన్నపం ఆమెను కుదిపివేసింది. "యూదుడవైన నీవు సమరయ స్త్రీనైన నన్ను దాహమునకిమ్మని యేలాగు అడుగుచున్నావని" ఆయనను అడిగింది (4:9). ఆ విధంగా జీవితాన్ని మార్చివేసే సంభాషణ ఆ స్త్రీకిని ప్రభువైన యేసుకును మధ్య జరిగింది.

ఆ తదుపరి కొన్ని నిమిషాలపాటు ఆమె యొక్క లోతైన అవసరతలను, ఆమె గాఢమైన చింతలనుగూర్చి మాట్లాడి, తాను మెస్సీయయై ఉన్నట్టు ఆయన తనను కనుపరచుకున్నాడు! చివరకు, తాను మాత్రమే గాక, తన ఊరినుండి వచ్చిన అనేకులు యేసునందు విశ్వాసముంచారు. ఈ స్త్రీ యొక్క సంఘటన నమ్మశక్యం కానిదిగా చేసేదేమంటే, మానవ దృష్టినుండి చూస్తే, లోకమంతటిలో సువార్తను గూర్చి మాట్లాడడానికి ఈమె తగనిదై ఉన్నట్టు కన్పించవచ్చు. విశ్వాసమనేది ఒకని పరిస్థితులతో ముడివేయబడేది కాదనే వాస్తవాన్ని యోహాను ధైర్యంగా ప్రకటించాడు. అది అలాగే అయ్యున్నట్టయితే, ఈ స్త్రీ విశ్వాసి ఎన్నడూ అయ్యేది కాదు. ఎందుకంటె ఆనాడు ఆమెకు వ్యతిరేకంగా తగులునవి (స్ట్రయిక్స్) మూడు ఉన్నాయి.[1]

### స్ట్రయిక్ 1: ఆమె ఒక సమరయ స్త్రీ

యూదులకు సమరయులకు మధ్య ఏర్పడిన అయిష్టత ఇశ్రాయేలీయులు చెరగొని పోబడిన సమయానికి, ఏడువందల సంవత్సరాల పూర్వానికి సంబంధించినది. దేశంలో నిలిచియున్నవారు అన్యదేశాలవారితో మిశ్రిత వివాహాలు చేసికొన్నారు. ఇశ్రాయేలీయులు తమ ఆత్మ సంబంధమైన, నాగరికత సంబంధమైన గుర్తింపును కోల్పాయారు. యూదులు బబులోనునుండి యెరూషలేము దేవాలయం తిరిగి కట్టవచ్చినప్పుడు, స్వదేశంలో నిలిచియుండినవారి బంధుజనులతో సంబంధంలేక ఉండిరి.[2]

కాలక్రమంలో, త్రోసివేయబడిన సమరయులు, పాత నిబంధనలో ఆశీర్వాద పర్వతమైన గెరీజీము పర్వతం మీద తమ సొంత దేవాలయాన్ని నిర్మించుకున్నారు. ఈ రెండు ఒకరంటే మరియొకరికి కొరగానట్టు జీవించారు. మరియు క్రీ. పూ. 128లో యూదుల్లో ఒక గుంపు సమరయుల గుడిని తగులబెట్టారు. యూదా మత బోధకులకు వారిపైనున్న తిరస్కార స్వభావాన్ని బట్టి చూస్తే ఆ విషాదకరమైన సంభవం వింతైనదేమీ కాదు. వారి మిష్నా యిలా అంటుంది: "సమరయుల కుమార్తెలు తమ ఊయలలోనుండే (లేక బాల్యమునుండి) బహిష్టయైన వారివలె (అపవిత్రులుగా ఎంచబడ్డారు)."[3] మరోవిధంగా చెప్పాలంటే, సమరయులలోని స్త్రీ జాతి తమ స్వభావమును బట్టి అపవిత్రులై యున్నారని అర్థం! "సమరయులతో భోజనం చేసినవాడు పంది మాంసమును తిన్నవానితో సమానుడు" అని రబ్బీ ఎలీయాజరు యొక్క పలుకులు కూడా మిష్నాలో చేర్చబడ్డాయి.[4] "యూదులు సమరయులతో సాంగత్యము చేయరు" అంటే, "సమరయుల పాత్రలను

యూదులు ఉపయోగించరు" అని భావం కావచ్చునని NIV ప్రతిపాదన అయ్యుండవచ్చు. లేదా, NRSV అన్నట్టు, "యూదులు సమరయులతో వస్తువులు కలిసి పంచుకోరు" అని కావచ్చు. దీనినంతటిని మనస్సులో ఉంచుకొని, యేసు సమరయ స్త్రీతో యింతకు మాట్లాడాడు అంటే ఆశ్చర్యంగా ఉంటుంది. తన కడవలోని నీరు త్రాగడానికి యిమ్మనడం దిగ్భ్రమ కలిగించేదిగా ఉంటుంది, కాని ఆయన ఆమెకు "జీవజలము" యిస్తాననడమే నమ్మశక్యం కానిదైయుంది!

### స్ట్రయిక్ 2: ఆమె ఒక స్త్రీ

ఊరిలోనికి ఆహారము కొనడానికి వెళ్లిన శిష్యులు తిరిగి వచ్చినప్పుడు, "ఆయన స్త్రీతో మాటలాడుట చూచి ఆశ్చర్యపడిరి" (4:27). ఆ ప్రత్యేకమైన స్త్రీతో మాట్లాడినందుకే వారు ఆశ్చర్యపడలేదు; ఆయన ఆడమనిషితో మాట్లాడుతున్నందుకు ఆశ్చర్యపోయారు! సమరయ జాతితో యేసు కూర్చుండడమే వారికి అయిష్టమైతే, ఆయన ఒక సమరయ స్త్రీతో కూర్చుండి మాట్లాడడం వారికి ఊహాతీతమైయున్నట్టుంది.

మరోసారి రబ్బీల యొక్క ఉపదేశాలు సమరయ స్త్రీకి వ్యతిరేకంగా ఉన్నాయి. స్త్రీలతో, ఒకని సొంత భార్యతోనైనా ఎక్కువగా మాట్లాడ కూడదని ఒక రబ్బీ తన శ్రోతలను ప్రోత్సహించినట్లు టాల్మండ్ కోట్ చేస్తుంది![5] కొందరు ధర్మశాస్త్రోపదేశకులచే స్త్రీలు నైతికంగా తక్కువవారని భావించబడింది. మరియు ఒక ప్రాచీన ప్రార్థన యిలా ప్రకటించింది: "ఓ ప్రభువా, నన్ను స్త్రీనిగా చేయనందుకు నీకు స్తోత్రము." ఆడదైయుండడం ఆ స్త్రీకి వ్యతిరేకంగా కొట్టిన రెండవ దెబ్బ.

### స్ట్రయిక్ 3: ఆమెకు కలుషితమైన గతం ఉంది

వారి సంభాషణలో, ఆ సమరయ స్త్రీ యొక్క విషాదకరమైన రహస్యాలు తనకు తెలిసినట్టు ఆయన సూచించాడు. ఆమె అయిదు సార్లు పెండ్లి చేసికొంది. మరియు ప్రస్తుతం తన భర్త కాని ఒకనితో ఆమె జీవిస్తుంది (4:18). ఆశా భంగం చెందిన తన గత బాంధవ్యాలలో ఏలాటి సంఘర్షణ, త్రోసివేత, భద్రతలేమి, అవమానము, దుఃఖము అనుభవించిందో అది మన ఊహకే వదిలిపెట్టబడింది. ఆమె బావి వద్దకు వచ్చేసరికి, వివాహ జీవితం మీద ఆశయే వదలుకుందేమో, లేక తన పేరుతో ఏ పురుషుడైనా ఆమెను (అంగీకరించడానికి) ఘనపరచడానికి యిష్టపడతాడనే ఆలోచనను దాటి వచ్చిందేమో.

విడాకుల్లో ఉన్న యిబ్బందిని అనుభవించిన చాలమంది క్రైస్తవ స్నేహితులు నాకున్నారు. వారిలో ఎవరూ విడాకులకు యిష్టపడినవారు కారు. విడిపోయే వారి వివాహాలను నిలబెట్టుకొనడానికి వారి శాయశక్తుల ప్రయత్నించారు. "ఏక శరీరం" త్వరలో రెండుగా మారినప్పుడు, వారు వేరు చేయబడినప్పుడు వారందరు వేదనను అనుభవించినవారే. విడిపోని వారికంటే విడిపోయిన క్రీస్తునందు సహోదర సహోదరీలే విడాకులను ఎక్కువగా ద్వేషిస్తూ ఉంటారు. విడిపోవడాన్ని దేవుడు ఎందుకు ద్వేషిస్తాడో

వారికే బాగా తెలుసు (మలాకీ 2:16). ఎందుకంటె వారి జీవితాలలో అది కలిగించిన నాశనాన్ని వారు అనుభవించారు. అనేక సంవత్సరాల తరువాత కూడా విడిపోయిన దాని మచ్చలు ఎక్కువమంది వారి జీవితాల్లో కనుపరచుతూ ఉంటారు. అయిదు విడాకులు సమరయ స్త్రీని ఏమి చేసియుంటాయో ఆలోచించి చూడు![6]

బేస్‌బాల్ ఆటలో, "మూడు స్ట్రయిక్స్ మరియు నీవు అవుట్!" అని అంటారు. ప్రభువైన యేసు ఎక్కడికి వెళ్లినా విశ్వాసానికి యింతకంటె పనికిమాలిన వ్యక్తిని ఎక్కడైనా కనుగొని ఉంటాడా? సమరయ స్త్రీలలో విజయశాలిగా ఆమె బావియొద్దకు వచ్చి ఉన్నట్టయితే, పరిస్థితి కష్టతరంగా ఉండియుండేదే. విషాదకరమైన ఆమె గత జీవితం, హీనమైన తన ప్రస్తుతం – అనేవే సువార్తను అంగీకరించే వ్యక్తిగా ఆయన ఆమెను కోరుకొనడం జరిగింది.

విశ్వాసమనేది ఒకని పరిస్థితులకు ముడివేయబడింది కాదని ప్రభువైన యేసుకును సమరయ స్త్రీకిని మధ్య జరిగిన సంధింపులో బహు శక్తివంతంగా ప్రదర్శింపబడింది. దేవుని దృష్టిలో – ఒకని జాతి, దేశము, లింగము, గతము అనేవి సమస్యలు కానేరవు. ఏ ప్రసంగం ఎప్పుడు చేయగలిగిన దానికంటె బావియొద్ద సంభాషణ ఈ సంగతిని బాగా తెలిపింది!

## విశ్వాసము నడతకు ముడివేయబడింది

ఆ స్త్రీతో ఆయన చేసిన కీలకమైన పాయింట్ వద్ద, తన భర్తను తోడుకొని రమ్మని యేసు ఆమెను అడిగాడు. తనకు భర్తలేదని ఆమె అన్నప్పుడు, ప్రభువు: "నాకు పెనిమిటి లేదని నీవు చెప్పిన మాటసరియే; నీకు అయిదుగురు పెనిమిట్లుండిరి, ఇప్పుడు ఉన్నవాడు నీ పెనిమిటి కాడు; సత్యమే చెప్పితివనెను" (4:17, 18). ఆత్మ సంబంధమగు లోతైన సంభాషణలో అది వింతైన అంతరాయం అన్నట్టు తొలుత కన్పించింది. "జీవజలమును" గూర్చి మాట్లాడడంనుండి క్రీస్తు ఎందుకు ఆమె భర్తను తోడుకొని రమ్మనేదానికి ఎగిరి దూకారు? ఆ స్త్రీ యొక్క జవాబు, ఆ జవాబుకు ప్రభువు తన అంశాన్ని మార్చడంలో ఉండే ఉద్దేశం – ఆమె జీవితమంతటిని తన యొద్దకు నడిపించాలనే గాని, కేవలం కుతూహలంతో ఆయన అలా చేయలేదు, తన సొంత జీవితపు విలువ అంతటిని తిరిగి లెక్కించనంతవరకు ఆమె విశ్వాసం మోసకరమై ఉంటుంది.

విశ్వాసము పరిస్థితులచే కట్టబడకయుండగా, మన విశ్వాసాన్ని మన నడతకు ముడివేయడం అతి ప్రాముఖ్యమైయుంటుంది. యేసునందలి ఒకడు తన విశ్వాసాన్ని మాటలతో వ్యక్తపరచవచ్చు కాని ఆయన తన జీవితంలోనికి ప్రవేశించడానికి అతడు ఒల్లకపోవచ్చు. విశ్వాసపు విధానాన్ని ఒకడు వెదకుతూ వచ్చినప్పుడు, తన జీవితం యావత్తు ప్రభువు వద్దకు తీసికొని రావడం అత్యవసరం. అనేక సంవత్సరాల క్రిందట "క్రైస్తవ" సైన్యమనే పేరుతో యుద్ధం చేసిన సైనికులను గూర్చి నీవు వినియుండవచ్చు. ఆ సైనికులు బాప్తిస్మం పొందే సమయంలో వారు తమ కుడిచేతులను పైకి ఎత్తుతారు. వారు చేయడానికి యిష్టపడిన దేనినైనా తమ కుడిచేతులతో చేస్తూ, "ఈ చెయ్యి బాప్తిస్మం పొందలేదని" వారు చెప్పుతారు! ప్రభువుకు నీ జీవితాన్ని సంపూర్ణంగానైనా యివ్వాలి

లేక ఏమి యివ్వకుండనైనా ఉండాలని తన మార్గంలో చెప్పడానికి ఆయన ఆమెను ఆ ప్రశ్న అడిగాడు.

నిజమైన విశ్వాసంతో విధేయత కలిసియున్నట్టు క్రొత్త నిబంధనయందు అనేక చోట్ల వ్యక్తపరచబడింది. “–ప్రభువా, ప్రభువా, అని నన్ను పిలుచు ప్రతివాడును పరలోక రాజ్యములో ప్రవేశింపడుగాని పరలోకమందున్న నా తండ్రి చిత్తప్రకారము చేయువాడే ప్రవేశించును” అని ప్రభువైన యేసు మత్తయి 7:21లో అన్నాడు. అనేక సంవత్సరాల తరువాత యాకోబు వ్రాస్తూ, “ఆలాగే విశ్వాసము క్రియలులేనిదైతే అది ఒంటరిగా ఉండి మృతమైనదగును” అని అన్నాడు (యాకోబు 2:17). విశ్వాసము, విధేయతలనేవి విడదీయబడనివై ఉన్నాయి. తన జీవితంలోని ప్రతి పరిధిని ప్రభువునకు అప్పగించ నిష్టపడేవరకు ఆ సమరయ స్త్రీ నిజ విశ్వాసానికి వచ్చి చేరియుండేది కాదు.

నీ భర్తను తోడుకొని రమ్మని ప్రభువు ఆ స్త్రీని అడగడం, నీ చెక్ బుక్కులు, నీ పన్నుకట్టే బిల్లులు, మన దినచర్యలు వగైరాలను తన వద్దకు తెమ్మని నిన్ను నన్ను అడిగినట్టుంది. మన జీవితంలోని విశ్వాసమనేది ఒక అంశం కాదు. అది మన సంపూర్ణ జీవితంతో కూడినదైయుంది. తన గతాన్నిబట్టి, ఆమెను ప్రభువు దేవుని రాజ్యానికి అపాత్రురాలుగా ఎంచలేదు. కాని తన జీవితమంతటిని తన వద్దకు తెమ్మని ఆయన నిర్బంధం చేశాడు. పాపసహితమైన తన గతంనుండి తెగతెంపులు చేసికోమని ఆయన ఆమెను అడిగాడు. మనం జీవించే విధానంనుండి విశ్వాసం వేరుచేయబడినదైతే, అది విశ్వాసమే కాదు!

## విశ్వాసము నిజమైన ఆరాధనలో వ్యక్తపరచబడుతుంది

తన భర్తను తోడుకొని రమ్మని ప్రభువు ఆ స్త్రీని అడిగినప్పుడు, సంభాషణ వేరేమార్గంలో వెళ్లుతున్నట్టు కన్పించింది కాని, అది అలా తిరుగలేదు. తరువాత ఆ స్త్రీ, “మా పితరులు ఈ పర్వతమందు ఆరాధించిరి గాని ఆరాధింపవలసిన స్థలము యెరూషలేములో ఉన్నదని మీరు చెప్పుదురని ఆయనతో అనగా ...” (4:20). తన వ్యక్తిగత జీవితంనుండి మత సంబంధమైన వాగ్వాదంలోనికి దించి ప్రభువును ప్రక్కదారికి ఆమె మరల్చజూచినట్టు కన్పిస్తుంది. అయితే, దేవుని యొద్దకు తన్ను నడిపించడానికి ఆమె వేసిన ప్రశ్ననే ప్రభువు ఉపయోగించుకున్నాడు.

మొదటిగా, యెరూషలేము గెరీజీము కొండలతో చేర్చి నిజమైన ఆరాధన ఏ ప్రత్యేకమైన స్థలంలో ముడివేయబడలేదని ప్రభువు ఆమెకు స్పష్టం చేశాడు. అలా అనడంలో, యెరూషలేము ఎంత మంచిదో గెరీజీము కొండ కూడా అంత మంచిదనే భావనను ఆయన సూచించలేదు, ఎందుకంటె “రక్షణ యూదులలోనుండియే కలుగు చున్నది” అని ఆయన స్పష్టపరచాడు (4:22). ఆ మాటలకు ఆయన యిలా జోడించాడు: “అయితే యథార్థముగా ఆరాధించు వారు ఆత్మతోను సత్యముతోను తండ్రిని ఆరాధించు కాలము వచ్చుచున్నది; అది ఇప్పుడును వచ్చేయున్నది; తన్ను ఆరాధించువారు అట్టివారే కావలెనని తండ్రికోరుచున్నాడు” (4:23).

ఆరాధన, స్థలానికి సంబంధించింది కాదని ప్రభువు ఆమెకు బోధించాడు. యెరూషలేము, గెరీజీము కొండ అనే రెండును త్వరలోనే అనవసరమైనవిగా మారి పోతాయి. నిజమైన ఆరాధన ఆత్మకు సంబంధించినది (పాత నిబంధన ఆరాధనకు సంబంధించినట్టు భౌతికమైన ప్రత్యేక విధులకు సంబంధించింది కాదు) సత్యమైన ఆరాధన (పాత నిబంధన ఛాయా రూపానికి భిన్నమైనది).[7] ఈ ప్రశ్నమీద, తన పన్నిద్దరి శిష్యులకు అపార్థమున్నట్టే సమరయ స్త్రీకి కూడా దోషం తోచినట్టుంది. ఆమెకు సంబంధించి నంతమట్టుకు, యేసు ఆరాధనను ఒక చోటునుండి ఊడదీసి నిజమైన ఆరాధన వైపుకు ఆయన చూపుతున్నట్టు అనుకొంటుంది. ఆత్మ సంబంధమైన దేవుని స్వభావాన్ని బట్టి ఆరాధన ఆత్మ సంబంధమైనదై ఉండాలి.

పని విరమణ చేసే వయస్సు వచ్చిన ఒక సువార్తికునితో జరిగిన సంభాషణను గూర్చి జాన్ కిల్లింగర్ తెలిపాడు. పెద్ద చర్చ్ బిల్డింగ్ గుండా ఆ యిద్దరు నడిచిపోతున్నప్పుడు (ఆ వృద్ధుడు అక్కడే పని చేశాడు) ఆ వయస్సులో తన అనుదిన ఆలోచనలు అప్పటిలో ఎలా ఉన్నాయని కిల్లింగర్ ఆ వృద్ధుని అడిగాడట. తన ఆలోచనల్లో తరచుగా వచ్చేది ప్రేమ అని అతడు బదులిచ్చాడట:

> "ప్రేమ" అనేది "నేను నిజంగా చెప్తున్నానని" అతడన్నాడు. తన చేతిని సగంవరకు విసిరాడు, ఈ పెద్ద భవనమంతా అయిదు సంవత్సరాలలో నిర్మింపబడిందని సూచించాడు. "ఈ బిల్డింగ్ కట్టడమే కడపటి కార్యమని నేను తలంచాను, పాత భవనం నీకు తెలుసనుకుంటాను. ఇప్పుడు యిది కట్టబడింది, నేను యిప్పుడు ప్రేమను గూర్చి ఎక్కువగా ఆలోచిస్తున్నాను. ప్రజలు మారకపోతే ఈ బిల్డింగ్‌వలన ప్రయోజనమేముంది? మిగిలిన మా పరిచర్య కాలమంతటిలో ప్రేమింప నేర్చుకోమని నేను జనులకు బోధిస్తాను. వారు నేర్చుకోలేదనుకో ..." అతని మాటలు యింకో అభినయంతో నడిచాయి, అది నిరీక్షణలేని అభినయం. దాన్ని సాధించగల సంగతి అతనికి తెలియదట. ప్రేమయే ప్రతిదానికి గమ్యమైయుండాలని తాను కనుగొనడంచేత ఆ భవన నిర్మాణంలో సాధించిన ఘన విజయానికి మచ్చ కలిగినట్టయిందట.[8]

మతంతో అనేక విషయాలు చేర్చబడ్డాయి; కొన్ని తక్కిన వాటికంటె ప్రాముఖ్యమైనవి. తక్కిన విషయాలన్నిటికంటెను అతి శ్రేష్ఠమైనవి: విశ్వాసము, ఆరాధన, ప్రేమ అనేవి. జీవితానికి ఏది ప్రాముఖ్యమయ్యిందో ఆ దిశవైపుకు ప్రభువు అవసరతలో ఉన్న ఆ స్త్రీకి చూపాడు. ఆయన ఆమెకు చూపిన ఆ దిశ నిజమైన ఆత్మ సంబంధమైన ఆరాధన. తక్కిన అనేకమైన విషయాలు, దేవాలయాలు పరిశుద్ధ పర్వతాలతో సహా దానితో పోల్చినప్పుడు ఎన్నికకు రానివని ఆయన తేల్చాడు.

## ముగింపు

ఆరాధనను గూర్చి ప్రభువు మాటలాడిన తోడనే, సమరయ స్త్రీ మరోసారి అంశాన్ని మార్చడానికి ప్రయత్నించింది. "ఆ స్త్రీ ఆయనతో – క్రీస్తనబడిన మెస్సీయ వచ్చునని నేనెరుగుదును; ఆయన వచ్చినప్పుడు మాకు సమస్తమును తెలియజేయునని చెప్పగా ..." (4:25), ప్రభువు ఉలికిపడే ఒక కార్యాన్ని జరిగించాడు – సువార్త రచనలన్నిటిలో బహు అరుదైన

పని ఆయన చేశాడు, అదేమంటే – ఆయన ఎవరో సరిగ్గా అదే సంగతిని ఆమెకు తెలియజేశాడు: “నీతో మాటలాడుచున్న నేనే ఆయనననని ఆమెతో చెప్పెను” (4:26). రాజులకు గాని, యాజకులకు గాని అలాటి ప్రత్యక్షత అనుగ్రహింపబడలేదు; అది అవినీతి పరురాలైన సమరయ స్త్రీకి అనుగ్రహింపబడింది! రాజ్యపు విత్తనం మొలకెత్తడానికి అనువైన సారవంతమైన నేలగా ఆమె హృదయం ఉంది. గనుక దైవ సందేశాన్ని ఆయన ఆమెతో పంచుకున్నాడు.

అంతంలో, నీవు, నేను యేసుతో కూడ ఆ బావి వద్ద నిలిచియున్నాం. మన కలతలు, మన నిరీక్షణలు, మన గతం, మన బాధలతో దేవుని కుమారుని సంధించుదాం. ఈ సత్యాలను ఆయన మనకు నేర్పేటప్పుడు చెవియొగ్గి ఆలకించుదాం: (1) విశ్వాసము పరిస్థితులకు మించినది, (2) విశ్వాసము నడతతో ముడివేయబడింది, మరియు నిజమైన ఆరాధనలో వ్యక్తపరచబడుతుంది.

విశ్వాస యాత్రలో పయనించుమని ప్రభువు సమరయ స్త్రీని ఎంత నిశ్చయంగా ఆహ్వానించాడో, ఆయన నిన్ను, నన్ను కూడా ఆలాగే నేడు ఆహ్వానిస్తున్నాడు!

---

సూచనలు

[1]బేస్ బాల్ ఆటలో ఒక ఆటగాడు మూడు దెబ్బలను (బంతిని కొట్టేదానికి చేసిన ప్రయత్నంలో విఫలుడైతే) కొట్టలేక పోతే అతడు అవుటయ్యినట్టే అంటే అతనికున్న అవకాశం పోయిందన్న మాటే. [2]ఎజ్రా 4:2–5. [3]M. Nidd. 4:1. The Mishnah, part of the Talmud, is the written version of Jewish traditional oral law. According to Jewish tradition, it originated in the time of Moses (1200 B.C.) and was memorized so that it could be handed down from generation to generation. It was put in written form from A.D. 70 to 200. [4]M. Shebi. 8:10. [5]TB Ab. 1:5. The Talmud is the written collection of Jewish religious and civil laws. It has two parts: the Mishnah, passages of traditional Jewish oral law, and the Gemara, insertions of scholarly interpretations and debates concerning those laws. [6]ఆమె భర్తలలో కొందరు చనిపోయి ఉండవచ్చు. అయినా, వివాహాలు విడాకులతో అంతమైనట్టు, సందర్భం సూచిస్తున్నట్టు అనిపిస్తుంది. [7]See James D. Bales, *Instrumental Music and New Testament Worship* (Searcy, Ark.: James D. Bales, 1973), 15-30. [8]John Killinger, *Christ in the Seasons of Ministry* (Waco, Tex.: Word Books, 1983), 67.